స్వర్గీయ పిడతల రంగారెడ్డి 106వ జయంతి

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్ర ప్రజా హృదయ నేత, విద్యా ప్రదాత, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖామాత్యులు, శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మన్, స్వర్గీయ పిడతల రంగారెడ్డి 106వ జయంతి వేడుకలు వారి స్మారక మందిరం వద్ద ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, పిడతల వారి కుటుంబ అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, వివేకానంద డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఆర్. పోలిరెడ్డి, ఎం. మురళీకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మొదలైన వారు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

వైఎస్సార్‌సీపీ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పలువురు వైసీపీ నాయకులను దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణు గోపాల్ గురువారం పరామర్శించారు. శంకరాపురం గ్రామానికి చెందిన అల్లూరి బాబు, ఉల్లగల్లు గ్రామానికి చెందిన వాతల రామిరెడ్డిని పరామర్శించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, సుంకర బ్రహ్మానంద రెడ్డి, జనమాల పిచ్చయ్య, జిల్లెల్లమూడి శివయ్య, అన్నపురెడ్డి బిక్షాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని శంకరాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకులు యన్నాబత్తిన హనుమంతరావు, సీనమ్మ దంపతుల కుమారుడు, వరుడు యన్నాబత్తిన ప్రదీప్ కుమార్, అదేవిధంగా మండలపు గోవిందయ్య మనవరాలు వధువు దామా మాధురి వివాహ కార్యక్రమానికి దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ గురువారం హాజరైనారు. యన్నాబత్తిని ప్రదీప్ కుమార్, దామా మాధురి కి అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే రాకతో పెండ్లి మండపం వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ బిజ్జంవెంకటసుబ్బారెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, సుంకర బ్రహ్మానంద రెడ్డి, మేడికొండ శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

9 తేదీ నుండి 23వ తేదీ వరకు సంక్షేమ బోర్డు ఆవిష్కరణ కార్యక్రమాలు

ఎంపీడీవో మరియదాసు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ఈ నెల తొమ్మిదవ తేదీ నుండి 23వ తేదీ వరకు పంచాయతీలలోని సచివాలయాల్లో సంక్షేమ బోర్డు ఆవిష్కరణ కార్యక్రమాలు జరుగుతాయని ఎంపీడీవో మరియదాసు అన్నారు. పుల్లలచెరువు 1, 10 తేదీన పుల్లలచెరువు సచివాలయం 2, 14వ తేదీన, చాపల మడుగు సచివాలయం, 15వ తేదీన ముటుకుల సచివాలయం, 16వ తేదీన. రాచకొండ 17వ తేదీన పిడికితివాని పల్లి సచివాలయం, 20వ తేదీన. నాయుడు పాలెం సచివాలయం 21వ తేదీన మర్రివేముల సచివాలయం 22వ తేదీన అల్లా పాలెం సచివాలయం 23వ తేదీన శతకోడు సచివాలయాల్లో సంక్షేమ బోర్డు ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు, ప్రభుత్వం వారు ఇప్పటి వరకు అమలు చేసిన చేయబోతున్న పలు రకాల సంక్షేమ పథకాలకు సంబంధించిన డైరెక్ట్ లబ్ధి దారుల స్కీములను ప్రజలందరికీ ప్రదర్శన బోర్డులు ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సోమవారం నుండి శుక్రవారం వరకు పని దినాల్లో సాయంత్రం మూడు గంటల నుండి 5 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ ఓ ఆర్ డి మోడల్ అధికారిగా నియమించుకొని షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం జరుగుతుందన్నారు. పంచాయతీ కార్యదర్శులు తమ తమ సచివాలయ పరిధిలోని గ్రామాల్లో వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి ఈ కార్యక్రమం గురించి. ప్రజలందరికీ తెలిసే విధంగా గ్రామాల్లో టామ్ టామ్ ద్వారా ప్రజలం దరికీ తెలియజేసి ఆయా తేదీల్లో కార్యక్రమాలను జరిపాలని ఆదేశించారు.

వివాహ వేడుకల్లో యాదాల

విశాలాంధ్ర-పామూరు : స్థానిక సీతారాముని తోటలో గురువారం మనం రమేష్, మంగమ్మ దంపతుల కుమార్తె మనీషా వివాహ వేడుకలలో వైసీపీ మండల యువజన అధ్యక్షులు పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ పాల్గొని మనీషాను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, బీసీ సెల్ నాయకులు చల్లా సుబ్బారావు, యాట రాఘువేంద్ర, మానం రవిలు ఆశీర్వదించారు.

కొనకనమిట్లలో ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని గ్రామ సచివాలయంలో గురువారం ఆంధ్ర ప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఎంపీపీ మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు అక్కి దాసరి ఏడుకొండలు ప్రారంభించారు. ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువు కావాలన్నది ప్రభుత్వ ఉద్దేశం అన్నారు పంచాయతీ ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా 19 కోట్ల 64 లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు అనంతరం వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ ఎం శంకర్‌రెడ్డి మండల సచివాలయ కన్వీనర్ సూరవరముపెద్ద వెంకటరెడ్డి పంచా యతీ సెక్రెటరీ కే రాజకుమారి వెల్ఫేర్ అసిస్టెంట్ ఉడుముల శ్రీనివాసులురెడ్డి సర్పంచి ఎంపీటీసీ సభ్యురాలు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, ఏబీఎన్ గోపాలకృష్ణ కమ్యూనిటీ కోఆర్డినేటర్ వేల్పుల ఎజ్రా సిబ్బంది పాల్గొన్నారు.

విజయసాయి రెడ్డిని కలిసిన 98 డీఎస్సీ అభ్యర్థులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో బుధవారం రాత్రి జరిగిన సామాజిక సాధికార బహిరంగ సభలో 98 డీఎస్సీ అభ్యర్థులు రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా 98 డీఎస్సీలో మిగిలిపోయిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరగా అభ్యర్థులకు న్యాయం చేస్తున్నట్లు హామీ ఇచ్చారని నాని వెంకటేశ్వర్లు తెలిపారు.

త్యాగధనుల పోరాట ఫలితమే మహిళ చట్టాలు

- మహిళలను వంటింటి కుందేళ్ళుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వాలు
- మహిళా చైతన్యం ద్వారానే దేశాభివృద్ధి
- పోరాటాల ద్వారానే మహిళాభివృద్ధి
- ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు
- ప్రకాశం జిల్లా మహిళా సమాఖ్య 11వ మహాసభలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఆధునిక మహిళ స్వేచ్ఛగా స్వతంత్రంగా బతుకుతుంది అంటే కారణం దాని వెనుక అనేక మంది చాకలి పోరాట ఫలితం దాగి ఉందని ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ఐడబ్ల్యు) రాష్ట్ర అధ్యక్షురాలు వి. జయలక్ష్మి అన్నారు. ఏపీ మహిళా సమాఖ్య ప్రకాశం జిల్లా మహాసభలు గురువారం నిర్వహించారు. ఈ మహా సభలకు అధ్యక్ష వర్గంగా కే శాంతి లత, ఎం. విజయ, ఆర్. లక్ష్మి వ్యవహరించారు. మహాసభలకు ముందుగా ఏపీ మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు ఆర్ రాజ్యలక్ష్మి జెండా ఆవిష్కరించారు. ఈ మహాసభలకు ముఖ్య అతి థిగా హాజరైన వి జయలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మహిళా సంఘం 1937 వ సంవత్సరంలోని ఏర్పడిందన్నారు. మహిళా సమస్యలపై అనేక పోరాటాలు సాగించింద న్నారు. ఫలితంగా అనేక హక్కులు చట్టాలు మహిళలకు వచ్చాయన్నారు. అయినప్పటికీ పాల కులు మహిళలను నిత్యం మోసం చేస్తూనే పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. సంపూర్ణమద్య అభిషేకం అమలు చేస్తానని అధికారంలోకి వచ్చిన జగన్ అందుకు విరుద్ధంగా పాలన సాగిస్తు న్నారు. తాను అధికారంలో ఉన్న సమయంలోనే కాకుండా ఆ తర్వాత కాలంలో కూడా ప్రజలు మద్యం ప్రభుత్వ అప్పులు తీర్చాలని నిబంధనలతో అప్పులు తెచ్చారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మనువాదాన్ని అమలులోకి తీసుకువచ్చి మహిళలను వంటింటి కుందేలుగా మార్చా లని చూస్తుందన్నారు. ఆధునిక మహిళ ఏ ఏ వస్త్రాలు ధరించాలో, ఎలా ఉండాలో శాసిస్తు న్నారన్నారు. వివిధ పథకాల పేరుతో వంకాయ అంత ఇస్తూ, గుమ్మడికాయ అంత గుంజుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు ఉద్యోగాలు చూపటం లేదన్నారు. ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్ రంగానికి అమ్మేస్తున్నారన్నారు. దీంతో రోజు రోజుకు ఉద్యోగ అవకా శాలు సన్నిగిల్లుతున్నాయన్నారు. ఉద్యోగ అవకాశాల కోసం పోటీ పెరిగింది అన్నారు. ఐదు ఉద్యోగాల కోసం ఐదు వేల మంది పోటీ పడుతున్నారు. కులం మతం పేరుతో వర్గాలు వారిగా ప్రజలను విడదీస్తున్నారన్నారు. గతంలో నలుగురు మహిళలు కలిసి ఒక సమస్యలు ఒకరు మాట్లాడుకుని తమ సమస్యలు పాలుపంచుకునేవారన్నారు. కానీ నేడు తీరిక లేదన్నారు. ఇంటిల్లిపాది కష్టించి పని చేసిన కుటుంబాలు గడవడం లేదన్నారు. దీంతో మహిళలు ఇంటి లోనే కాకుండా ఇంటి బయట కూడా కష్టపడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అదే స్థాయిలో మహిళల సమస్యలు చెప్పిన పట్టించుకునే నాధుడు కరువయ్యారన్నారు. ఎంపీ బ్రిజ్ భూషణ్ మహిళా రేజలర్లను లైంగిక వేధిస్తున్నారని పార్లమెంట్ ఎదుట గొంతు ఎత్తితే, ప్రపంచం మొత్తం వారికి మద్దతు తెలిపిన, దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మద్దతుగా నిలిచిన, అధికారంలో ఉన్న బీజేపీ మాత్రం ఆ ఎంపీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ధనస్వామ్యం రాజ్యమేలుతుందన్నారు. మహిళలకు రక్షణ కరువైందన్నారు. మహిళలపై దాడులు అత్యాచారాలు నిత్య కృత్యమయ్యాయి అన్నారు. ఇంత జరుగుతున్నా పాలకులు చోద్యం చూస్తున్నారు అన్నారు. కవులు, కళాకారులు, గాయకులు స్పందిస్తే వారిని జైలుకు పంపుతున్నారన్నారు. 27 సంవత్సరాలుగా చర్చ సభలలో 33 శాతం రిజర్వేషన్ కోసం అనేక పోరాటాలు చేస్తుంటే, దానిని చట్టం చేసినప్పటికీ అమలుకు మరో 10 సంవత్సరాలు వాయిదా వేయటం దుర్మార్గమన్నారు. మహిళల హక్కులను చట్టాలను పోరాటాల ద్వారా మహిళలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు సమాజంలోనే కాకుండా అన్ని రంగాలలో సగభాగమని నిరూపించుకోవాలన్నారు. చైతన్య వంతమై పూర్తిగా నిలవాలి అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని మహిళ నుండి, పట్టణ ప్రాంత మహిళల వరకు ప్రతి ఒక్కరూ సంఘంలో చేరాలన్నారు. ఈనెల 17,18,19 తేదీలలో నంద్యాలలో నిర్వహించే ఏపీ మహిళా సమాఖ్య 14వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ మహిళలు సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం సాగించే ప్రతి పోరాటంలో సీపీఐ మద్దతుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రావమ్మ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుండి వచ్చిన మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆంధ్రరాష్ట్ర భవిష్యత్తు కోసం మళ్లీ జగన్మోహన్ రెడ్డి అవసరం

- ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-తర్లుపాడు : ఆంధ్రరాష్ట్ర భవిష్యత్తు కోసం వైయస్ జగన్మోహన్‌రెడ్డి అవసరమని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక సచివాలయంలో గ్రామ సర్పంచ్ పల్లె పోగు వరాలు అధ్యక్షతన రాష్ట్రానికి జగన్ మోహన్‌రెడ్డి అవసరం ఎందుకు అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివక్షత రహితంగా రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి వివిధ సంక్షేమ పథకాల వలన సచివాలయాల ద్వారా 38 కోట్ల 66 లక్షల 52, వేల 909 రూపాయలను లబ్దిదారులకు అంద జేయడం జరుగుతుందన్నారు. కనుక భవిష్యత్తులో ఇంకా గొప్ప ప్రయోజనాలు పొందాలన్నా, రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా, దేశంలో రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న, అవినీతి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అవసరమన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త అంకితభావంతో పనిచేసి గతంలో కన్నా ఇంకా అధిక సీట్లతో జగన్మోహన్‌రెడ్డి సీఎంగా అధికారం చేపట్టాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరి ఆశీర్వాదం పొందాలన్నారు. ఎమ్మెల్యే నాగార్జున రెడ్డిముందుగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది దారులకు అందించిన బోర్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి పరమేశ్వరరావు, ఎంపీడీవో ఎస్ నరసింహులు, తహసిల్దార్ అబ్దుల్ హమీద్, ఈవోఆర్డి అమరేశ్వరరావు, సెక్రటరీ విఅచ్యుతరావు, వీఆర్వో భాస్కరరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు సూరెడ్డి రామ సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మరియు కేత గుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్, మండల సచివాలయాల కన్వీనర్ కే రామాంజనేయరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ వెన్నపెద్ద సత్యనారాయణరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే అక్బర్ వలి, ఎంపీటీసీలు, వి అంకమ్మ, దేవిరెడ్డి పార్వతి, వై రామిరెడ్డి, మండల పరిధిలోని వైయస్సార్‌సీపి గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు అధిక స్థాయిలో పాల్గొన్నారు.

ఓటరు ముసాయిదా జాబితాలో లోపాలను సవరించాలి

ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గ ఓటర్ల ముసాయిదా జాబితాలో లోపాలు ఉన్నాయని వాటిని సరిచేయాలని ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్‌కు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం ఆర్డిఓ కార్యాల యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లా డుతూ 297 బూత్‌లో జీరో డోర్ నెంబర్ మీద 443 ఓట్లు ఉన్నాయని ఆర్డీవో దృష్టికి తెచ్చారు. కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం 2 చోట్ల రెండు ఓట్లు నమోదయి ఉన్నా యని తెలిపారు. ఓట్లు డబుల్ ఎంట్రీలతోపాటు చనిపోయిన వ్యక్తుల పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయని ఆధారాలను ఇచ్చారు. ఒకే ఇంట్లో వారి ఓట్లను వేర్వేరు పోలింగ్ బూత్ లో చూపారని వారిని ఒకే పోలింగ్ బూత్‌కు కేటాయించాలన్నారు. ఓటర్ జాబితాలో ఓటర్ల ఫోటోలు బదులు ఆధార్ కార్డులు సర్టిఫికెట్లు ఉన్నాయని వాటిని సరి చేయాలన్నారు. తమిళం భాషలో ఉన్న ఓటర్ల పేర్ల జాబి తాను ఆర్డీవోకి చూపి సరిచేయాలని కోరారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో అసైన్మె ంట్ భూములు అన్యా క్రాంతం కాకుండా చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో జాన్‌ఇర్విన్ మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ జాబితాలో ఉన్న లోపాలను సరిచేసి పారదర్శకంగా జాబితా ఉండేలా బూతుస్థాయి అధికారులకు ఆదేశాలు ఇస్తానన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని వెంకట్ రెడ్డి, షేక్ అహ్మద్, బుల్లబాల బాబు, దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, వివి మనోహర్రావు, నంబుల వెంకటేశ్వర్లు, గాయం తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులు దాడులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. విద్యుత్ శాఖ విజిలెన్స్ డి ఈ తోటా శ్రీనివాసరావు, ఆపరేషన్స్ ఈఈ శ్రీనివాసులు, ఒంగోలు టౌన్ డి ఈ వినయ్ కుమార్ రెడ్డి, ఏ డి ఏ మోహన్ రావు స్థానిక విద్యుత్ శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి విద్యుత్ మీటర్లను తనిఖీ చేసి జరిమానాలు విధించారు.వివిధ గ్రామాల్లో అదనపులోడు వినియోగిస్తున్న 205 మందికి 8,24,000 విద్యుత్ చౌర్యంకు పాల్పడుతున్న నలుగురికి 47,000, గృహ వినియోగానికి ఉపయోగించాల్సిన మీటర్లను వ్యాపార సంస్థలకు ఉపయోగిస్తున్న 13 మందికి 24800 జరిమానా విధించినట్లు ఏ ఈ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఈఈ శ్రీనివాసులు మాట్లాడుతూ నియోధాలు ఎటువంటి విద్యుత్ సౌరానికి పాల్ప రాదన్నారు విద్యుత్ సౌర్యం సామాజిక న్యాయం అన్నారు అలా చేసిన వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు గ్రామాల్లో విద్యుత్ సౌర్యానికి ఎవరైనా పాల్పడితే 9440812358, 8074140274 నంబర్లలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఓటరు జాబితాలో తప్పులు ఒప్పులు సవరించాలి

ఈఆర్ఓ లోకేశ్వరరావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని అన్ని గ్రామాలలోగల ఓటరు జాబితాను నిశితంగా పరిశీలించి తప్పులు ఒప్పులను సవరణకు సిఫార్సు చేయాలని దర్శి నియోజకవర్గ ఈ ఆర్ఓ లోకేశ్వరరావు అన్నారు. స్థానిక తహసి ల్దార్ కార్యాలయంలో గురువారం బిఎల్ వోలు, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు సంబంధించి పూర్తి అడ్రస్సు, ఇంటి నంబరు, ఫోటోలను పరిశీలించి ఏమైనా తప్పులు ఉన్నట్లయితే గుర్తించిన ట్లయితే సంబంధిత ఫారం లను పూర్తి చేసి సకాలంలో కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. చని పోయిన లేదా శాశ్వతంగా వేరే ప్రదేశానికి మారిపోయిన వారి ఓట్లు తొలగించడానికి ప్రత్యేక ఫారంలను విడివిడిగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 12 నాటికి పూర్తి చేసి సంబంధిత కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహమ్మద్ నయీమ్ మహమ్మద్, డిప్యూటీ తహసిల్దార్ జి పుల్లారెడ్డి, ల్యాండ్ డిప్యూటీ సర్వేయర్ ఎ స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ పి శేషగిరిరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తడిసిన మొక్కజొన్న విత్తనాలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన మొక్కజొన్న విత్తనాలు. మినుము, సజ్జ, పంటలను ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ కైపు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని పసుపుగల్లు గ్రామంలో గురువారం మొక్కజొన్న పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన రైతులు సాగు చేసిన మిర్చి, పొగాకు, కంది ,మొక్కజొన్న, మినుము ,సజ్జ, పంటలు ఎండిపోయాయని దాని వలన రైతాంగానికి తీవ్ర నష్టం వాటిలిందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ముండ్లమూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు. అసలు ఈ ఏడాది వర్షాలు లేక పంటలు దిగుబడి లేక రైతన్న అల్లాడిపోతుంటే, ఇటీవల కురిసిన అకాల వర్షం వలన రైతులు మరింత నష్టపోయారన్నారు. ప్రభుత్వం వెంటనే మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ రెడ్డి, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 9న నేషనల్ లీగల్ సర్వీస్ డే

విశాలాంధ్ర-గిద్దలూరు : న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా గిద్దలూరులోని కోర్ట్ భవనంల సముదాయములందు న్యాయవిజ్ఞాన సదస్సును మండల న్యాయ సేవాధికార సంస్థ గిద్దలూరు వారు నిర్వహించారు. కార్యక్రమానికి సభా అధ్యక్షులుగా షేక్.యాసిన్ భాష, ముఖ్య అతిథులుగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు న్యాయ సహాయం పొంద వలననే ఉదేశ్యంతో 1985లో లీగల్ సర్వీస్ చట్టంను తెచ్చారని, ఈ చట్టం వలన ఉచితంగా న్యాయవాదిని మరియు న్యాయ సహాయం పొందవచ్చని,అలాగే లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరి ంచుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో న్యాయ వాదులు కె.రవి ప్రకాష్ బాబు, కటారు పోలయ్య, ఎం పిచ్చయ్య యాదవ్, యస్.కె. ఫాజిల్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధు సూధన రావు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక రైల్వే స్టేషన్ దగ్గర భవన కార్మికులకు ప్యానల్ న్యాయ వాదులచే న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది.

వివాహ వేడుకల్లో ఎంపీటీసీ నారాయణస్వామి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం పంచాయతీ నందు మంగంపల్లి గ్రామంలో వేలూరి వెంకటేశ్వరరెడ్డి కుమారుడి వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నందనవన ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణ స్వామి పాల్గొని పెళ్లి కుమారుడును అక్షింతలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

పువ్వాడి, పందిటి

విశాలాంధ్ర-పామూరు : చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు యువత అధ్యక్షులు పందిటి హరీష్‌లు అన్నారు. గురువారం సాయంత్రం బాబు షూరిటీ రాచురి వారి వీధి, సత్రం బజార్, భగత్ సింగ్ వీధి లలో గద్దం రామారావు, నర్సింగ్ సాంబశివరావుల ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాలతో కూడిన మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. 2024 ఎన్నికల్లో కనిగిరి నుండి పోటీ చేస్తున్న ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, జనసేన జిల్లా కార్యదర్శి రహీముల్లా, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఖాజా రహమతుల్లా, మాజీ ఎంపీటీసీ కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, గుత్తి మహేష్ పాల్గొన్నారు.

సాధికార బస్సు యాత్రను జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో బుధవారం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేసినందుకు కనిగిరి మున్సిపాలిటీలోని ఒకటి, రెండవ వార్డు ప్రజలకు కౌన్సిలర్లు రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు, వేల్పుల వెంకటేశ్వర్లు గురువారం కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బుర్ర మధు యాదవ్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలో భారీ ర్యాలీతో పాటు బహిరంగ సభకు విచ్చేసిన ప్రతి ఓటర్లకు పేరుపేరునా అభినందనలు తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

ఓ.యస్. నెం. 21/2021

తమిళనాడు మర్చంటైల్ బ్యాంక్ లిమిటెడ్ రిప్రజెంటెడ్ బై ది. మేనేజరు వినుకొండ బ్రాంచి - వాది

ఎదరి

యం/యస్ లక్ష్మీ గణపతి డైరీ రిప్రజెంటెడ్స్ మేనేజింగ్ పట్నార్ గోపిశెట్టి వెంకట శివప్రసాద్ మరియు ఇద్దరు ఇతరులు - ప్రతివాదులు

టు:

డి.3: పసుపులేటి నాగార్జున తండ్రి మోహన్‌రావు, డోర్ నెం.4-215(1), సత్యనారాయణపురం, గాయత్రి పబ్లిక్ స్కూల్ దగ్గర, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో మీ మీరు బ్యాంకులో లోను తీసుకొని లోను తీర్చనందున మీపై పై కోర్టునందు దావా దాఖలు చేసి మీకు దావా సమను జారీ అగుటకు కోర్టుద్వారా మీకు ఎన్నిసార్లు బత్తెలు కట్టినను మీరు దావా సమనులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై కోర్టు నందు, మీ వాయిదా తేది. 21.11.2023 వున్నది. ఆ రోజు మీరు స్వయంగా గాని లేక లాయరు గారి ద్వారా కాని పై కోర్టు నందు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయగలరు. అట్లు మీరు రానిచో మీపై వలోక్షముగా తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా : 21.11.2023

వాగంటి వీరాంజనేయచౌదరి
వాది తరపు న్యాయవాది, వినుకొండ,
సెల్ నెం. 9848021892

నేడు స్పందన కార్యక్రమం

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని సివిఆర్ కళ్యాణ్ మండపంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం రెండు గంటల వరకు స్పందన కార్యక్రమం జరుగుతుందని తాసిల్దార్ సంజీవరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హాజరవుతారని మండలంలోని అధికారులు ప్రజలు అర్జీలు తీసుకొచ్చి సమస్యలను తెలియజేయవలసిందిగా తహసిల్దార్ తెలియజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కె బిట్రగుంట హైస్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-జరుగుమల్లి : రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్, బేస్ బాల్ జట్టుకు జరుగుమల్లి మండలం కే బిట్రగుంట గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు బివి శివప్రసాద్ ఒక ప్రత్యేక సమావేశంలో తెలిపారు. అండర్ 19 విభాగంలో ఒంగోలులో నిర్వహించిన పోటీల్లో ఈ. అమిత్, ఐ. సాత్విక్, పి. కౌసల్య, పీవీ. భాస్కర్, టీవీ. కిరణ్ ,డి హర్షవర్ధన్ సత్తా చాటి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారని ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం బివి. శివప్రసాద్, పిడి బి. శ్రీనివాసులు తెలిపారు. తదుపరి బాపట్లలో 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరుగు సాఫ్ట్‌బాల్ పోటీలలో అదేవిధంగా కడపలో 17 నుండి 19 వరకు జరిగే బేస్బాల్ పోటీలలో పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులను ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించడం జరిగింది.

డిగ్రీ కళాశాల పరిశీలించిన వైస్‌ఛాన్సలర్

విశాలాంధ్ర-దర్శి : దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురువారం ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అంజిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ కళాశాల పురోగతి చాలా బాగుందని అన్నారు. ఈ కళాశాల అభివృద్ధి జరగాలి అని తెలియ చేసారు. విద్యార్థులకు కావలిసిన సదుపాయాల గురించి మరియు కళాశాలకు కావలిసిన అవసరాల గురించి అధ్యాపక బృందం వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వి రమణ మరియు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనన్నే కావాలి

విశాలాంధ్ర-శింగరాయకొండ: శింగరాయకొండ పంచాయితీలోని 1వ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే మరలా ఎందుకు కావాలనే కార్యక్రమంలో సర్పంచి వనజ, మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్‌రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నరేళ్లుగా ఎన్నో సంక్షేమ పథకాలు అందించి సంక్షేమం అభివృద్ధి ప్రజలకు అందజేస్తున్నారని అన్నారు. సచివాలయంలో సంక్షేమ పథకాల లబ్దిదారుల డిస్‌ప్లే బోర్డులను వారు ప్రారంభించారు. వైసీపీ జెండాను ఆవిష్కరించి ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలనే బ్రోచర్ ద్వారా ప్రజలకు జరిగిన మేలును వివరిస్తూ ప్రజల వద్దకు వెళ్లి వారి అభిప్రాయం ద్వారా జగనన్నకు మార్కులు వేయించారు. కార్యక్రమంలో వైస్ సర్పంచి షేక్ కరీమూన్, ఎంపీడీఓ జమీవుల్లా, విస్తరణ అధికారి సుధాకర్, ఏపీఓ సుధాకర్, కార్యదర్శి ఆంజనేయులు, సీనియర్ నాయకులు నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ మాధవరావు, టౌన్ పార్టీ కన్వీనర్ షేక్ పటేల్, షేక్ సలీం, వైస్ ఎంపీటీసీ షేక్ షకీలా, ఎంపీటీసీలు సోమిశెట్టి వాసవిదేవి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆంధ్రప్రదేశ్‌కి మరలా ఎందుకు కావాలి

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని సచివాలయం-1లో జగనన్న ఆంధ్రప్రదేశ్‌కి ఎందుకు కావాలనే కార్యక్రమంను మండల అభివృద్ధి అధికారి రత్నజ్యోతి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ పటా పంచలు కోటేశ్వరమ్మ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆమె మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెట్టిన పథకాలు జగనే మనకు కావాలని స్వాగతిస్తున్నారని సచివాలయాల ద్వారా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, మాజీ సర్పంచి పుట్టా వెంకటరావు, ఎంపిటిసి కొమ్ము ప్రభుదాసు, మండల వ్యవసాయ అధికారి, ఏపీఎం హనుమంతరావు, మండల వ్యవసాయాధికారి జి స్వర్ణలత సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని వికే జూనియర్ కాలేజ్ ప్రక్కన వైయస్ విగ్రహం వద్ద గురువారం మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో భాగంగా మండల ఉపాధ్యక్షులు ఐ వెంక టేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, గ్రామ సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, మండల కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా, మండల వైసీపీ అధ్యక్షులు తూము వెంకటసుబ్బారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు యాడిక యల్లమందారెడ్డి, కుమ్మిత జయ రామిరెడ్డి, మన్నేపల్లి సర్పంచ్ మంచాల వెంకటేశ్వర్ రెడ్డి, రజానగరం సర్పంచ్ ఎస్.కె కాలేశావలి, వైసీపీ నాయకులు విష్ణు, ఇతర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ విజనరీ ముఖ్యమంత్రి

మద్దిశెట్టి వేణుగోపాల్

విశాలాంధ్ర-దర్శి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విజనరీ ముఖ్యమంత్రిని దర్శి నియోజకవర్గ సభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. దర్శి నగర పంచాయతీ పరిధిలోని 1వ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరిగిందని అన్నారు. జన్మభూమి కమిటీలతో తెలుగుదేశం పార్టీ వారికే అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించారని చెప్పారు. అమ్మఒడి చేదోడు ఒంటరి మహిళ పెన్షన్లు ఎన్నో ప్రజాప్రయోజలను ప్రజలకు అందించారని మరల కావాలని కోరుకోవడం మరల ఆయనే ముఖ్యమంత్రిగా ప్రజలు కోరుతున్నారని అందుకే జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కు అవసరమని చెప్పారు. నగర పంచాయతీ పరిధిలోని జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలంటే మనమందరం ఐక్యంగా ఉండి పార్టీ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపాడు సుధారాణి పట్టణ సచివాలయ కన్వీనర్ మండల పార్టీ కన్వీనర్ వెంకట్ రెడ్డి రాష్ట్ర బ్యూటిఫికేషన్ కుమ్మిత అంజిరెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కట్టి కోట హరీష్ బాబు మోహన్ రెడ్డి కర్ణ భాస్కర్ రెడ్డి, పిడిసిసి అధ్యక్షులు వేమిరెడ్డి చెన్నారెడ్డి సానీకొమ్ము తిరుపతి రెడ్డి, గొల్లపాటి అచ్చయ్య, గంజి వెంకటేశ్వర్ రెడ్డి, పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీల సదస్సును జయప్రదం చేయండి

– తెదేపా జిల్లా అధ్యక్షుడు నూకసాని పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో బీసీలకు ప్రభుత్వం చేసిన నమ్మక ద్రోహం పై కుల సంఘాలు, ప్రజా సంఘాలు, అఖిలపక్షలతో ఐక్యపోరాటం చేస్తూ శుక్రవారం నవంబర్ 10న ఒంగోలు పార్ల మెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహిచబడుతున్న బీ.సీ రౌండ్ టేబుల్ సమావేశంను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ, జోన్-4 బీసీ కోఆర్డినేటర్ తాడిబోయిన చంద్ర శేఖర్ యాదవ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు నందికను మ బ్రహ్మయ్య హాజరవుతున్నారని నూకసాని తెలిపారు. జిల్లాలోని వివిధ బీసీ కులాల నాయకులు ఈ సమావేశానికి హాజరై తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగే బీసీ కులాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని, తద్వారా బీసీల ఐక్యతను చాటాలని డాక్టర్ నూకసాని బాలాజీ విజ్ఞప్తి చేశారు.

పురుగుల నియంత్రణకు అగ్ని అస్త్రం దివ్య ఔషధం

విశాలాంధ్ర-తాళ్లూరు : పైర్లకు సోకే పలు రకాల పురుగుల నియంత్రణకు అగ్ని అస్త్రం దివ్య ఔషధంగా ఉపయోగపడుతుందని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని తూర్పు గంగవరం, లింగాలపాడు గ్రామాలలో క్షేత్ర పర్యటన సందర్భంగా ప్రకృతి సాగు చేస్తున్న రైతులకు అగ్ని అస్త్రం తయారీ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి అగ్ని అస్త్రం తయారీ విధానాన్ని చేసి చూపించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ పైర్లలో సాధారణంగా వచ్చే ఆకు ముడత పురుగు, కాండం తొలిచే పురుగు, కాయ తొలిచే పురుగు, వేరు పురుగు, తదితర పురుగుల నివారణకు అగ్నిఅస్త్రం అద్భుతంగా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. రైతులు కొద్దిపాటి శ్రమతో వారి పొలంలోనే దీనిని తయారు చేసుకుని పురుగుల నియంత్రణకు ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. అగ్ని అస్త్రం ఉపయోగించడం వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లదని ఆయన తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సాగు మండల ఇన్చార్జ్ పి నరసింహులు అగ్ని అస్త్రం తయారీ విధానాన్ని చేసి చూపించారు. నాటు ఆవు మూత్రం 20 లీటర్లు, దంచిన పచ్చిమిరపకాయల పేస్ట్ 500 గ్రాములు, దంచిన వెల్లుల్లి పేస్ట్ 500 గ్రాములు, దంచిన పొగాకు ఒక కిలో, వేప ఆకు పేస్టు ఐదు కిలోలు, పై పదార్థాలు అన్నిటిని ఒక పాత్రలో వేసి మరగకాయాలని, 5 పొంగులు వచ్చేంతవరకు మరొక కాచిన పిదప చల్లార్చిన ద్రావణాన్ని 48 గంటలు పులియబెట్టి, తదుపరి పల్చటి గుడ్డలో వడపోసి అగ్ని అస్త్రం తయారు చేసుకో వాలని ఆయన తెలిపారు. ఇలా తయారుచేసిన అగ్ని అస్త్రం మూడు నెలల పాటు నిలవ ఉంటు ందని ఆయన తెలిపారు. ఎకరాకు రెండున్నర లీటర్ల అగ్నిస్త్రం 100 లీటర్ల నీటిలో కలిపి పంట లకు పురుగులు నివారణ కొరకు పిచికారి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్పీలు నరేష్, మౌనిక, పల్లవి, అనంతలక్ష్మి, కోటి రత్నం, రైతులు పాల్గొన్నారు.

అగ్నిఅస్త్రం తయారీ విధానాన్ని చూపుతున్న దృశ్యం

ఈ.వి.ఎం. గోదాములను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక మామిడిపాలెంలోని ఈ.వి.ఎం. గోదాములలో నిర్వహిస్తున్న ఈ.వి.ఎం.ల మాక్పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ గురువారం పరిశీలించారు. నిర్వహణ తీరుపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారంతో ఈ.వి.ఎం.ల పరిశీలన ప్రక్రియ పూర్తి అయినందున గురు, శుక్రవారాలలో మాక్పోలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మూడు రౌండ్లలో మాక్ పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ.వి.ఎం. లను ర్యాండమ్‌గా ఎంపిక చేసి మొదటి రౌండ్లో ఒక శాతం ఈ.వి.ఎం.లలో 1200 ఓట్లు, రెండో రౌండ్లో 2 శాతం ఈ.వి.ఎం.లలో 1000 ఓట్లు, మూడో రౌండ్లో 2 శాతం ఈ.వి.ఎం.లలో 500 ఓట్లు చొప్పున రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డమ్మీ సింబల్స్తో ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు వివరించారు. శుక్రవారం లోడింగ్ టెస్ట్ ఉంటుందన్నారు. ఒక కంట్రోల్ యూనిట్ కు నాలుగు బ్యాలెట్ యూనిట్లు అనుసంధానం చేసి ఈ పరీక్ష నిర్వహిస్తామన్నారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్.సి. ప్రక్రియ మొత్తం శుక్రవారం సాయంత్రంతో ముగుస్తుందని కలెక్టర్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన వెంట డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్. శ్రీలత, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు దామరాజు క్రాంతి కుమార్ (వై.సి.పి). స్వరూప్ (టి.డి.పి.), ఎస్.కె. రసూల్ (కాంగ్రెస్), బి. రాజశేఖర్ (బి.జె.పి.), సుదర్శన్ (ఆమ్ ఆద్మీ పార్టీ), రఘురామ్ (సి.పి.ఎం.), ఎర్రయ్య (బి.ఎస్.పి.), ఇతర అధికారులు ఉన్నారు.

ఓటర్ల జాబితాలో అవకతవకలు లేకుండా చూడాలి

గిద్దలూరు తహశీల్దార్‌కి వినతిపత్రం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు నియోజకవర్గ ఓటర్ల జాబితాలో ఎటువంటి అవకత వకలు లేకుండా చూడాలని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తు ముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు మండల రెవిన్యూ అధికారి డి సీతారామయ్యకి నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్య క్షులు బొర్రా రాఘవేంద్ర యాదవ్, రాష్ట్ర ఐటీడీపి కార్యదర్శి దూదే కుల దస్తగిరి వినతిపత్రం అందచేశారు. గిద్దలూరు నియోజక వర్గంలోని 284 బూత్ లలో సున్నా (0) డోర్ నెంబర్లను సరిచేయాలనీ, డెత్ ఓటర్లను, డబుల్ ఎంట్రీ ఓటర్లను డిలీట్ చేయాలని, ఎటువంటి దొంగ ఓట్లు నమోదు కాకుండా నిష్పక్ష పాతంగా వ్యవహారించాలని వినతిపత్రం అందచేశారు.

సగిలేరు పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన బీజేపీ అధ్యక్షులు

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరులో సగిలేరు పరివాహక ప్రాంతంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు భవనాసి వెంకట రామాంజనేయులు అధ్వర్యంలో పర్యటించడం జరిగింది. జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ నారాయణ మాట్లాడుతూ ఈ పరివాహక ప్రాంతం మొత్తం ముళ్ళ కంచలు పూడికతీత చేయకపోవడం వల్ల వర్షాలు కురిసిన ప్రతి సారి వాగు ప్రవాహం వాగు పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజల ఇళ్ళలోకి రావడం ప్రజలు చాలా నష్ట పోతున్నారు. ఈ ప్రాంతం నుండి వెళుతున్న నీళ్ళు చెక్ డాంల ను నిర్మించి భూగర్భ జలాలను పెరగడానికి, వర్షాభావ కాలంలో ఈ ప్రాంతంలో ప్రజలకు వాటర్ టాంక్‌ల ద్వారా నీళ్లను సప్లయ్ చేయడం కోసం చేస్తున్న అమౌంట్‌ను సాగి లేరు వెడల్పు, చెక్ డాంలను ఏర్పాటు చేయడం కోసం వినియోగిస్తే ఈ ప్రాంతం సాగు, త్రాగు నీరు ఇబ్బందులు లేకుండా చూడవచ్చును అని వెంటనే ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని కోరడం జరిగింది. కార్యక్రమానికి పట్టణ బీజేపీ అధ్యక్షుడు భవ నాసి వెంకట రామాంజనే యులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ నారాయణ, డప్పిలి వినోద్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివా సులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షుడు మునగనూరి రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

సంక్షేమ రథసారథి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి

ప్రభుత్వ సంక్షేమ పథకాల లోగోను ఆవిష్కరిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-తాళ్లూరు : భారతదేశంలో పలు సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ సంక్షేమ రథసారధిగా పేరుగాంచిన వ్యక్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని జడ్పిటిసి మారం వెంకటరెడ్డి అన్నారు .మండల కేంద్రమైన తాళ్లూరులోని సచివాలయం-1 వద్ద గురువారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఆదేశానుసారం, మండల వైసీపీ కన్వీనర్ తూము వెంకట సుబ్బారెడ్డి సారధ్యంలో, గ్రామ సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్‌పిటిసి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఇప్పటివరకు నిర్విరామంగా నవరత్నాల ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాల్ని ప్రారంభించి ఏ ఒక్క పథకం ఆగిపోకుండా నిర్విరామంగా కొనసాగిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు .అందుకే రాష్ట్రంలో ఉన్న ప్రజలు మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు .ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చూడాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, సొసైటీ అధ్యక్షులు యాడిక యల్లమందారెడ్డి, కుమ్మిత జయరామిరెడ్డి, మన్నేపల్లి సర్పంచ్ మంచాల వెంకటేశ్వరెడ్డి, రజానగరం సర్పంచ్ ఎస్కె కాలేషా వలి ,రామభద్రపురం సర్పంచ్ బి నాగిరెడ్డి, బొద్దికూరపాడు ఉపసర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో కే యుగ కీర్తి, తహసిల్దార్ ప్రసాద్ ,ఈ ఓ ఆర్ డి కే జి ఎస్ రాజు, ఎంఈఓ జి సుబ్బయ్య, ఏవో బి ప్రసాద్ రావు, ఏపీఎం నవీన్, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఏపీకి జగన్ ఎందుకు కావాలి

విశాలాంధ్ర-పామూరు : నవరత్నాల రూపంలో సంక్షేమ పథకాలను పేద బడుగు బలహీన వర్గాలకు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. గురువారం ఒకటవ సచివా లయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కార్యక్రమంను ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి దంపతులు, వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకటసాయి కిరణ్‌లు ప్రారంభించి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సర్పంచ్ అల్లూరి రాగమ్మ, ఈఓఆర్డి శ్రీనివాసులు, మండల కోఆప్షన్ షెడ్యూల్ షేక్ ఖాజా నాయక్ రసూల్, మండల సచివాలయం కన్వీనర్ షేక్ ఖాదర్ బాషా, గట్ల భాస్కర్ రెడ్డి, యాట రాఘవేంద్ర, చేనికాల శ్రీనివాసులు, యాట రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధి కాంక్షిస్తున్న సీఎం జగన్

మాట్లాడుతున్న ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తూ జన రంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రం నాగులుప్పలపాడులో నిర్వహించారు. సందర్భంగా ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రను చేపట్టి ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం జరిగిందన్నారు సంకల్ప యాత్రలో గుర్తించిన సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచి ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు అందించిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి యాదల రత్న భారతి, వైసీపీ రాష్ట్ర నాయకులు నలమలపు కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పోలవరపు శ్రీమన్నారాయణ, మద్దిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ మారెళ్ళ బంగారు బాబు, లిస్ట్ ఆఫ్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, టొబాకో బోర్డు సభ్యులు మారెడ్డి సుబ్బారెడ్డి, పరంధామిరెడ్డి కుమ్మారి సుధాకర్, ఎంపీడీవో జయమణి పాల్గొన్నారు.

వెలిగండ్లలో చెకుముకి పరీక్షలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలో జన విజ్ఞాన వేదిక చెకుముకి పరీక్షలు వెలిగండ్ల జన విజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని 4 ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం, నాగిరెడ్డి పల్లెలోని కె వి యన్ అండ్ ఎల్ ప్రైవేటు పాఠశాలలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు పోటీ పరీక్షలు 8,9,10 తరగతుల విద్యార్థులకు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి బొప్పరాజు నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 33 సంవత్స రాలుగా ఆంధ్రప్రదేశ్ జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం 10వ నిర్వహి స్తున్నామని ఈ పరీక్షల తో విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్రీయ దృక్పథాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

నిష్పక్షపాతంగారి సర్వే నిర్వహించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రీ సర్వే కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా నిర్వహించాలని తహసిల్దార్ మహమ్మద్ నయీమ్ మహమ్మద్ అన్నారు. మండలంలోని వేముల బండ గ్రామంలో జరుగుతున్న రిసర్వే కార్యక్రమాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ముందు రోజు ఆయా ప్రాంతాల రైతులకు సమాచారం ఇచ్చి రైతుల సమక్షంలో సర్వే చేపట్టాలన్నారు. రైతులు ఎవరైనా అభ్యంతరాలు తెలియజేస్తే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ ఏ స్రవంతి, మండల సర్వేయర్ విష్ణువర్ధన్, వీఆర్వోలు, కోటయ్య, జాన్ లిపి, పున్నారావు, సచివాలయ సర్వేయర్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీసుకు నివాళులు

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని కొంజేడు గ్రామంలో మహిళా పోలీసుగా పనిచేస్తూ అనారోగ్యంతో గురువారం 11 గంటల సమయంలో మృతి చెందారు. మృతి చెందారన్న విష యం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ ఎస్.కె ఖాదర్ బాషా సిబ్బం దితో కలిసి సందర్శించి నివాళులర్పించారు. మహిళా పోలీసు పసుమర్తి అరుణ చేసిన సేవలు మరువలేనివని అన్నారు.

వివాహ వేడుకలలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి దంపతులు

విశాలాంధ్ర-పామూరు : స్థానిక సీతారాముని తోటకు చెందిన గుజ్జుల మహేష్,శ్రీలక్ష్మి ల వివాహ మహోత్సవం లో ఎంపీపీ గంగసాని లక్ష్మీ రెడ్డి దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ మండల యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచి యాదాల వెంకట సాయి కిరణ్, షేక్ ఖాదర్ బాషా, గట్ల విజయభాస్కర్ రెడ్డి తదితరులు వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

ఫోటో 09 ఎంఆర్‌కె 13,14 :

ప్రభుత్వ పథకాలే సీఎంను గెలిపిస్తాయి

విశాలాంధ్ర-పెద్దారవీడు : ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపిస్తాయని బెజవాడ పెద్దగురవయ్య సర్పంచ్ చెన్నమ్మ అన్నారు. సచివాలయంలో గురువారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం లో భాగంగా సంక్షేమ పథకాలను బోర్డు ఆవిష్కరణ ఆంధ్రప్రదేశ్కు జగన్ ఎందుకు కావాలని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దారవీడు గ్రామానికి వైఎస్ఆర్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు ఎంత నగదు వచ్చాయని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి క్రిష్టారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, జెడ్పీటీసీ ఏరువ చలమారెడ్డి, సర్పంచ్ దుగ్గెం చెన్నమ్మ, ఎంపీటీసీ రాజ నారాయణమ్మ,మండల సచివాలయం కన్వీనర్ ఏరువ వెంకటేశ్వర్లు రెడ్డి, సర్పంచ్‌లు పొందుగుల వెంకటరెడ్డి,కంచర్ల సుబ్బయ్య,వైసీపీ నాయకులు డీలర్ వెంకటేశ్వర్లురెడ్డి, కాసు వెంకటరెడ్డి, సచివాలయం కన్వీనర్లు,వెన్న కాశిరెడ్డి,గోగులముడి శివ రెడ్డి,పొందుగుల సుబ్బా రెడ్డి,వైసీపీ నాయకులు ఎంపీటీసీ దూదేకుల పకిరయ్య,రెల రమణ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వల్లెల ఈశ్వర్‌రెడ్డి, మెట్టు భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బత్తుల సాలయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ శొంఠి నాగార్జునరెడ్డి, వాలంటీర్లు, గృహ సారదులు పాల్గొన్నారు.

సంక్షేమ రథసారథి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ సంక్షేమ రథసారధిగా పేరుగాంచిన వ్యక్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని మండల కన్వీనర్ గంట రమణారెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రమైన దోర్నాల సచివాలయం-1 వద్ద గురువారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్శి మండల వైసీపీ కన్వీనర్ గంటా రమణారెడ్డి సారధ్యంలో, గ్రామ సర్పంచ్ చిత్తూరీ హారిక అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలో పాల్గొన్న గంటా రమణారెడ్డి, షేక్ అబ్దుల్ మజీద్ సర్పంచి చిత్తూర్ హారిక,,మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఇప్పటివరకు నిర్విరామంగా నవరత్నాల ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాల్ని ప్రారంభించి ఏ ఒక్క పథకం ఆగిపోకుండా నిర్విరామంగా కొనసాగిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు.అందుకే రాష్ట్రంలో ఉన్న ప్రజలు మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రజలు ఎన్నుకున్న జగన్‌ను రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చూడాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ దర్శనం నాగయ్య, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, గంటవారిపల్లె సర్పంచ్ భర్త వెంకటేశ్వర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.